# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## అగ్రిసెట్ - 2017

## వ్యవసాయం

**బుక్‌లెట్ నెంబరు :** **బుక్‌లెట్ కోడ్ : A**

సమయం : ఉ. **10-30** గంటల నుండి **12-00** గంటల వరకు తేది : 23-7-2017

1. హాల్ టికెట్ నెంబరు: ..............................................
2. అభ్యర్థి పేరు : ..............................................
3. అభ్యర్థి సంతకము : ..............................................
4. పర్యవేక్షకుని సంతకం: ..............................................

**అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు**

1. ప్రశ్నాపత్రములో వున్న పేజీల సంఖ్య క్రింది భాగములో మధ్యలో ముద్రించబడినది. ప్రశ్నలకు సమాధానములు వ్రాసే ముందు అభ్యర్థులు ప్రశ్నాపత్రం పేజీల సంఖ్య సరిగా ముద్రించబడినదో లేదో చూసుకొనవలెను. ఏదైనా లోపమున్నచో వెంటనే పర్యవేక్షకుడు/ హాల్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకురావలెను. ఈ ప్రశ్నాపత్రంలో మొత్తం పేజీల సంఖ్య 8.
2. అభ్యర్థులు తమ హాల్‌టికెట్ సంఖ్యను ఓ.యం.ఆర్. పత్రములో కేటాయించిన స్థలములో మాత్రమే వ్రాయవలెను. మరెక్కడా వ్రాయకూడదు.
3. ఓ.ఎం.ఆర్. పత్రం, పార్ట్-ఎ లోని పేరు, బుక్‌లెట్ కోడ్, టెస్ట్ కోడ్, సంతకము, హాల్‌టికెట్ నెంబరు మరియు వృత్తములో నింపుటకు బాల్‌పాయింట్ పెన్ను (నలుపు/ నీలం) మాత్రమే ఉపయోగించాలి.
4. ఓ.ఎం.ఆర్. పత్రం, పార్ట్-బి లోని బుక్‌లెట్ కోడ్ మరియు సమాధాన పత్రంలోని వృత్తములను నింపుటకు బాల్ పాయింట్ పెన్ను (నలుపు/ నీలం) మాత్రమే ఉపయోగించాలి.
5. అభ్యర్థులు చేయకూడనివి :
   అ. అభ్యర్థులు తమ పేరు, అదనపు గుర్తులను ఓ.యం.ఆర్. పత్రములో ఎక్కడా వ్రాయకూడదు.
   ఆ. ఓ.యం.ఆర్. పత్రం మడవటంగాని, చింపటం గాని, నలపటం గాని, ఏవిధమైన గీతలను వ్రాయటం గాని చేయరాదు. అలా చేసినచో ఓ.ఎం.ఆర్. సమాధాన పత్రాలు పరిశీలించబడవు.
6. ప్రశ్నాపత్రము నుంచి పేజీలను వేరు చేయరాదు. పరీక్ష హాల్‌లోకి ఇతర పేజీలు అనుమతించబడవు.
7. ఓ.యం.ఆర్. పత్రం వెనక సూచించిన విధంగా వృత్తాలను నింపాలి.
8. పరీక్ష హాల్‌ను వదిలి వెళ్ళునపుడు ఓ.యం.ఆర్. పత్రమును అక్కడవున్న పర్యవేక్షకునికి అందజేయవలెను.
9. పరీక్ష హాలులోనికి సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరములు అనుమతించబడవు.
10. నిర్దేశించిన సమయానికి అరగంట తరువాత (ఉ. 10-30 గంటలకు) వచ్చిన అభ్యర్థులు పరీక్ష వ్రాయడానికి అనుమతించబడరు.
11. ప్రశ్నాపత్రము మరియు జవాబులు (కీ) యూనివర్శిటీ వెబ్‌సైట్ www.pjtsau.ac.in లో24-7-2017 మధ్యాహ్నం 12-00 గంటల నుండి 25-7-2017 మధ్యాహ్నం 12-00 గంటల వరకు ఉంచబడును. ప్రశ్నలు మరియు జవాబుల పైన ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 25-7-2017 మధ్యాహ్నం 1-00 గంట వరకు కన్వీనర్, అగ్రిసెట్-2017 గారి ఇ-మెయిల్ narendrareddyento@yahoo.co.in కు పంపగలరు. 25-7-2017 మధ్యాహ్నం 1-00 గంట దాటిన తర్వాత వచ్చిన అభ్యంతరాలు స్వీకరించ బడవు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## అగ్రిసెట్ - 2017

## వ్యవసాయం

**A**

1. ఈ క్రింది వాటిలో వృక్షప్రజననం లక్ష్యం కానిది ( )
ఎ) ఎత్తు తక్కువగా వుండే రకాలను తయారు చేయుట
బి) చక్కెర సస్యాల్లో అధిక చక్కెర ఉండడం
<u>సి) వెలుతురు మరియు ఉష్ణములకు మార్పు చెందే రకాలను తయారు చేయుట</u>
డి) క్షార లవణ పరిస్థితులను తట్టుకొనే రకాలను రూపొందించుట.

2. 50 మీటర్ల వెడల్పు గల ఒక పార్కు............ డెసిబెల్స్ ట్రాఫిక్ శబ్దాన్ని తగ్గిస్తుంది. ( )
ఎ) 10-15 <u>బి) 20-30</u> సి) 35-40 డి) 45-50

3. ఈ క్రిందివాటిలో ప్రజాతుల సంకరణం ద్వారా అభివృద్ధి చేయనిది ఏది? ( )
ఎ) రఫానో బ్రాసికా బి) పొమాటో సి) ట్రిటికేల్ <u>డి) రై</u>

4. టమోట లో ఈ తెగులు వలన మచ్చలు 'టార్గెట్ బోర్డ్' లక్షణాలు కలిగి ఉంటాయి. ( )
<u>ఎ) ఆల్టర్నేరియా ఆకు ఎండు తెగులు</u> బి) బ్యాక్టీరియా వడలు తెగులు
సి) ఆకుముడత తెగులు డి) ఫైటాఫ్తోరా ఎండు తెగులు

5. విటమిన్ 'ఎ' అధికంగా ఉన్న పండు. ( )
<u>ఎ) మామిడి</u> బి) బొప్పాయి సి) జామ డి) ఆపిల్

6. ఈ క్రింది వాటిలో ఏరకమైన జంతువు మలమూత్రాల నుండి శ్రేష్ఠమైన పశువుల ఎరువు లభిస్తుంది? ( )
ఎ) పెరిగే లేదా ఎదుగుతున్న పశువు బి) పాలిచ్చే పశువులు
సి) ఎక్కువగా వ్యవసాయ పనులకు ఉపయోగించే పశువు <u>డి) వయసు ముదిరిన పశువు</u>

7. సేంద్రియ ఎరువులను నేలకు వేసినపుడు ఏర్పడే ఫలితాల్లో ఈ క్రింది వాక్యం సరైనది కాదు. ( )
ఎ) నేల ఆకృతి మెరుగుపడుతుంది <u>బి) స్థూల సాంద్రత పెరుగుతుంది</u>
సి) 'ఎ' లేదా 'బి' డి) సమస్యాత్మక నేలలు సవరించబడతాయి

8. వేరుశనగలో తాలు కాయలు ఏర్పడుటకు కారణమైనవి ( )
ఎ) మొక్కల్లో కాల్షియం గాఢత ఎక్కువైనప్పుడు <u>బి) మొక్కల్లో కాల్షియం ధాతువు లోపించుట వలన</u>
సి) మొక్కల్లో రాగి ధాతువు లోపించినపుడు డి) నేలలో రాగి ధాతువు గాఢత ఎక్కువైనపుడు

9. ఈ క్రింది వాటిలో సరియైనది. ( )
ఎ) పరపరాగ సంపర్కం కంటె స్వపరాగ సంపర్కమే లాభసాటి
<u>బి) స్వపరాగ సంపర్కముకంటె పరపరాగ సంపర్కమే లాభసాటి</u>
సి) స్వపరాగ మరియు పరపరాగ సంపర్కము రెండుకూడా లాభసాటి
డి) పరాగ సంపర్క పద్ధతులను పోల్చలేము.

10. 50 కిలోల పొటాషియం అందించుటకు వేయవలసిన ఎరువు మోతాదు? ( )
ఎ) 63 కిలోలు బి) 30 కిలోలు <u>సి) 83.3 కిలోలు</u> డి) 166 కిలోలు

11. తేలిక నేలల్లో సేంద్రియ పదార్థం వేసినప్పుడు ........... నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ( )
ఎ) కార్బన్ నత్రజని శాతం పెంచి <u>బి) సూక్ష్మ రంధ్రాలు పెంచి</u>
సి) స్థూల రంధ్రాలు తగ్గించుట వలన డి) మురుగు నీరు పోయే సామర్థ్యం పెంచుట వలన

12. ధన మరియు ఋణ అయాన్ల రూపంలో మొక్కలు గ్రహించే పోషకం ( )
ఎ) మాలిబ్డినం బి) భాస్వరం <u>సి) నత్రజని</u> డి) ఇనుము

13. కాళహస్తి తెగులు తట్టుకునే వేరుశనగ రకం ఏది? ( )
ఎ) వేమన <u>బి) తిరుపతి-3</u> సి) జెసిజి-88 డి) టిజి-26

14. నేలయొక్క స్థూల సాంద్రత విలువ 1.5 గ్రా./ఘ.సెం.మీ. మరియు అణు సాంద్రత 25 గ్రా./ఘ.సెం.మీ. అయితే కణముల మధ్య ఖాళీ స్థలం సాంద్రత శాతం ............ ( )

ఎ) 60 బి) 99.4 సి) 40 డి) 96.4

15. కార్బోఫ్యూరాన్ ఏ విభాగానికి చెందినది? ( )

ఎ) ఫినైల్ కార్బోమేట్ బి) హెటెరోసైక్లిక్ కార్బోమేట్ సి) ఆక్సైమ్ కార్బోమేట్ డి) ఏదీ కాదు

16. టెఫ్రోసిన్ అను విషపూరిత రసాయనాన్ని టెఫ్రోసియా మాక్రోపోడా అను మొక్కలో ఏ భాగమునుండి తీస్తారు( )

ఎ) ఆకులు బి) వేర్లు సి) కాండము డి) ఆకులు మరియు గింజలు

17. కోశస్థ దశలో ఆశించే పరాన్నజీవి ( )

ఎ) కిలోనస్ బి) జ్యాంతో పింప్లా సి) టెలినోమస్ డి) అపాంటెలిస్

18. ఈ క్రింది వాటిలో పట్టిక-1 ని, పట్టిక-2 మరియు పట్టిక-3తో జతపరిచి సరైన సమాధానాన్ని గుర్తించండి. ( )

| పట్టిక-1 | పట్టిక-2 | పట్టిక-3 |
|---|---|---|
| 1. ఎముకల పొడి | ఎ) తక్కువ స్థూల సాంద్రత కల్గి ఉంటాయి | ఎ) నేలలో నత్రజనిని స్థిరీకరిస్తుంది |
| 2. హరిత మొక్కలు | బి) గాఢ సేంద్రియ ఎరువు | బి) తక్కువ నీటి నిల్వ సామర్థ్యం కల్గి ఉంటాయి |
| 3. ఇసుక నేలలు | సి) జనుము | సి) ఎక్కువ నీటి నిల్వ సామర్థ్యం కల్గి ఉంటాయి |
| 4. బంకమట్టి నేలలు | డి) అధిక స్థూల సాంద్రత కల్గి ఉంటాయి | డి) జంతు సంబంధమైన ఎరువు |

ఎ) 1 – ఎ, బి 2 – సి, డి 3 – బి, సి 4 – సి, డి

బి) 1 – సి, డి 2– బి, ఎ 3– బి, సి 4– సి, ఎ

సి) 1– బి, డి 2– సి, ఎ 3– డి, బి 4– ఎ, సి

డి) 1– బి, డి 2– సి, డి 3– ఎ, బి 4– ఎ, సి

19. మొక్కల కాండం చీల్చి చూసినప్పుడు నాళికా కణజాలాలు వివర్ణమై టైలోసిన్ నిండటం ఈ తెగులు లక్షణం ( )

ఎ) త్రుప్పు తెగులు బి) వడలు తెగులు సి) కాండం కుళ్ళు తెగులు డి) వేరుకుళ్ళు తెగులు

20. మొక్కజొన్నలో అధిక ఉష్ణోగ్రత గల రబీ పంట కాలంలో ఆశించే తెగులు ( )

ఎ) ఆకు ఎండు తెగులు బి) పాముపొడ తెగులు సి) కాండం కుళ్ళు తెగులు డి) వడలు తెగులు

21. వేరుశనగ పంటలో సజ్జను మిశ్రమ పంటగా వేసి ఈ తెగులును అరికట్టవచ్చు. ( )

ఎ) ఆకుమచ్చ తెగులు బి) కాండం కుళ్ళు తెగులు సి) త్రుప్పు తెగులు డి) మొవ్వు కుళ్ళు తెగులు

22. ఈ క్రిందివాటిలో సరియైనది కానిది ఏది? ( )

ఎ) ఉత్పరివర్తనాలు జన్యుసంబంధమై వైవిధ్యాలను ప్రేరేపిస్తాయి

బి) ముల్లర్ బార్లీ మొక్కలో ఉత్పత్తివర్తనాలను ప్రేరేపించారు

సి) గామా కిరణాలు భౌతిక ఉత్పరివర్తన జనకాలు

డి) మాలిక్ హైడ్రజైడ్ రసానిక ఉత్పరివర్తన జనకాలు

23. ప్రత్తి పంటకు కావలసిన నీటి పరిమాణం (మి.మీ.) ( )

ఎ) 200–250 బి) 300–350 సి) 400–600 డి) 650–850

24. కేంద్ర ప్రభుత్వం "కరువు మిషన్" మరియు "రాయల కమీషన్" ఏ సంవత్సరాలలో నియమించింది. ( )

ఎ) 1883 & 1928 బి) 1983 & 1926 సి) 1928 & 1883 డి) 1926 & 1893

25. ఏ గడ్డిని పశుగ్రాసాలలో రారాణిగా పరిగణిస్తారు. ( )

ఎ) బర్సీమ్ బి) ల్యూసర్న్ సి) గినిగడ్డి డి) స్టైలో

26. గోస పువ్వుల పత్ర దళాలు దేని తయారీలో వినియోగించబడుతున్నాయి? ( )

ఎ) పశువుల దాణా బి) వంటనూనె సి) కాగితం తయారి డి) సహజ రంగుల తయారీ

27. మార్కెట్లో వస్తువుయొక్క ధర ఆ వస్తువుయొక్క............... పై ఆధారపడును. ( )

ఎ) సప్లై బి) డిమాండ్ సి) ఎ & బి డి) విలువ

28. ఐ.సి. ఇంజన్‌లో ఇంధనము మండించినపుడు వెలువడే సరాసరి ఉష్ణం సుమారుగా ( )

ఎ) 600 $^{0}$C బి) 1200$^{0}$C సి) 1600$^{0}$C డి) 2200$^{0}$C

29. గాలిమరలు పనిచేయుటకు కావలసిన గాలి వేగము ఎంత? ( )

ఎ) 8-10 కి.మీ. బి) 11-15 కి.మీ. సి) 1-5 కి.మీ డి) 15-20 కి.మీ.

30. 40 గేదెలకు ఒక రోజుకు కావలసిన చొప్ప 1600 కిలోలు. చొప్ప గణపరిమాణము 800 కిలోలు/ఘ.మీ. కందకము నుండి చొప్ప తీయు మందము 20 సెం.మీ. అయిన కందకము యొక్క వైశాల్యము ఎంత? ( )

ఎ) 0.1మీ$^2$ బి) 1 మీ.$^2$ సి) 10 మీ.$^2$ డి) 100 మీ$^2$

31. పంటను నీటి బెట్టనుండి రక్షించుటకు ఈ దశలో నీరు అందించాలి. ( )

ఎ) నేలలో నీటి నిల్వ సామర్థ్యం 60 శాతం తగ్గినపుడు బి) నేలలో నీటి నిల్వ సామర్థ్యం 50 శాతం తగ్గినపుడు

సి) పంట శాశ్వతంగా వడలిపోయే స్థితికి పూర్వము డి) 'బి' మరియు 'సి'

32. అంతర్జాతీయ నేలల సంవత్సరము (ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ సాయిల్స్) ( )

ఎ) 2012 బి) 2015 సి) 2014 డి) 2016

33. "సహకారం అనగా సంస్థ ఆధారంగా స్వయం సహాయం చేసుకోవడం" అని చెప్పినది............ ( )

ఎ) సర్ హూరెస్ ప్లంకెట్ బి) నారిమన్ సి) ఆడమ్ స్మిత్ డి) మార్షల్

34. నిమ్మ పంటలో ఈ తెగులు కారకం వలన వేర్లపై బెరడు కుళ్ళి పీచులాగా ఊడి వస్తుంది. ( )

ఎ) ఫైటాఫ్తోరా తెగులు బి) గానోడెర్మా తెగులు సి) మాక్రోఫోమినా తెగులు డి) బ్యాక్టీరియా తెగులు

35. మిరప పంటలో వైరస్ తెగుళ్ళ నివారణకు ఏ రసాయనంతో విత్తనశుద్ధి చేయాలి? ( )

ఎ) క్యాప్టాన్ బి) మ్యాంకోజెబ్ సి) ట్రైసోడియం ఆర్థోఫాస్ఫేట్ డి) థైరామ్

36. నిమ్మ కాండంపై ఈ పురుగులు విసర్జించే మలము లాలాజలం కలిసి కాండంపై తుట్టెలు తుట్టెలుగా ఏర్పడుతాయి( )

ఎ) చెదలు బి) మంగునల్లి సి) నిమ్మసీతాకోక చిలుక డి) పైవేవీ కావు

37. సకారోపాలిస్పోర స్పైనోస అనే శిలీంధ్రం నుండి వెలువడిన కీటక నాశిని. ( )

ఎ) ఆవర్ మెక్టిన్స్ బి) కీటో ఈనాల్స్ సి) ఫినాయిల్ పైరజోల్స్ డి) ఏదీ కాదు

38. ట్రోపో ఆవరణము ధ్రువాల వద్ద ఎంత మందం ఉండును. ( )

ఎ) 7-8 కి.మీ. బి) 14 కి.మీ. సి) 3-4 కి.మీ. డి) 18-20కి.మీ.

39. నులి పురుగులు మొక్కల వేర్ల ద్వారా వ్యాప్తికి ఏవి దోహదపడతాయి? ( )

ఎ) ఉపాంగములు బి) హైఫా సి) ఫింబ్రియా డి) ఎక్సుడేట్స్

40. ఇండ్ల కప్పులుగా, అల్లిక వస్తువులుగా ఉపయోగించే కలుపు మొక్క ( )

ఎ) టైఫా బి) క్వాక్ గడ్డి సి) బెర్ముకా గడ్డి డి) గుర్రపుడెక్క

41. రాత్రి పగలు ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం ఎలా ఉంటే చెఱకు పంటలో పంచదార శాతం అధికమవుతుంది ( )

ఎ) ఎక్కువ బి) తక్కువ సి) సమానం డి) బి & సి

42. ఈ క్రింది వాటిలో సరియైన జోడి కానిది ( )

ఎ) స్త్రీ భాగ ప్రథమోత్పత్తి - సొలానమ్ బి) పుం భాగ ప్రథమోత్పత్తి - గాసిపియమ్

సి) త్రిభిన్న కీలత - ప్రిమ్యుల డి) ఏక కాల పక్వత - కాల్థా

43. శాఖీయ భాగాలకు వాణిజ్య విలువ వున్న పంటలలో ఉపయోగించు పురుష వ్యంధ్యత్వ రకం ( )

ఎ) జన్యుపరమైన పురుష వ్యంధ్యత్వం బి) కణద్రవ్య పురుష వ్యంధ్యత్వం

సి) కణద్రవ్య - జన్యుపర పురుష వ్యంధ్యత్వం డి) పైవన్నియు

44. ప్రొద్దుతిరుగుడులో విత్తనం ద్వారా వ్యాప్తి చెందే తెగులు ( )

ఎ) ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు బి) కాండం కుళ్ళు తెగులు

సి) బూజు తెగులు డి) నెక్రోసిస్ తెగులు

45. వరిలో 'క్రెసిక్' దశ ఈ తెగులు లక్షణం. ( )

ఎ) టుంగ్రో వైరస్ బి) అగ్గితెగులు

సి) బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు డి) గోధుమరంగు ఆకుమచ్చ తెగులు

46. మొదటి వరుస పండ్ల చెట్లు మరియు గాలి నిరోధక వృక్షాల మధ్య ఉండవలసిన కనీస దూరం .... అడుగులు ( )

ఎ) 10-20 బి) 30-40 సి) 50-60 డి) 60-70

47. విత్తనాల 'సుప్తావస్థ'ను తొలగించడానికి వినియోగించే వేడినీటి యొక్క ఉష్ణోగ్రత. ( )

ఎ) 50-60$^0$C బి) 60-75$^0$C సి) 77-100$^0$C డి) 110-120$^0$C

48. జొన్న పంటను 75 సెం.మీ. వరుసల మధ్య దూరం మరియు వరుసలలో మొక్కల మధ్య దూరం 20 సెం.మీ. పెట్టినచో ఎకరానికి ఎన్ని మొక్కలు ఉండును. ( )

ఎ) 66,666 బి) 26666 సి) 46666 డి) 36666

49. వరిలో సరాసరి ఉష్ణోగ్రత ఎంతకన్నా తక్కువ ఉన్నచో పెరుగుదల మందగించి మొక్కలు పుష్పించవు? ( )

ఎ) 21$^0$C బి) 32$^0$C సి) 15$^0$C డి) 25$^0$C

50. స్వల్పకాలిక వరి రకాలకు చ.మీ.కు ఎన్ని కుదుళ్ళు ఉండాలి? ( )

ఎ) 33 బి) 44 సి) 55 డి) 66

51. అతి స్వల్ప కాలంలో నిర్ణయమయ్యే వస్తువు ధరను .......... అంటారు ( )

ఎ) మార్కెట్ ధర బి) సహజ ధర సి) సమతుల్య ధర డి) వైయుక్తిక ధర

52. నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులకు ఇచ్చే ముద్ర ( )

ఎ) అగ్ మార్క్ బి) ఐయస్ఐ మార్క్ సి) క్వాలిటి మార్క్ డి) కోడ్ మార్క్

53. ఒక గోదామునందు ప్రతి స్టాక్‌లో 100 కిలోల ధాన్యం బస్తాలను అడ్డంగా పది, వెడల్పులో పది, నిలువుగా పది ఉంచిన 500 టన్నుల ధాన్యం ఉంచుటకు ఎన్ని స్టాక్‌లు అవసరమగును. ( )

ఎ) 5000 బి) 500 సి) 50 డి) 5

54. త్వరపడి తుది నిర్ణయం తీసుకోకుండా ప్రభావవంతమైన నిర్ణయం తీసుకోవడమే దీని ముఖ్య ఉపయోగము. ( )

ఎ) విస్తరణ మూల్యాంకనం బి) అధికారిక మూల్యాంకనం

సి) విస్తరణ కార్యక్రమం డి) ప్రణాళిక

55. ఈ క్రింది వాటిలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం మూలసూత్రం గుర్తించండి. ( )

ఎ) అనుకూలత బి) విశ్వసనీయత సి) 'ఎ' మరియు 'బి' డి) తక్షణ విశ్లేషణ

56 ఈ క్రింది వాటిలో పట్టిక-1 లోని పదాలను పట్టిక-2లోని పదాలతో జతపరిచి సరైన సమాధానం గుర్తించండి ( )

| పట్టిక-1 | పట్టిక-2 |
|---|---|
| 1. తెల్ల చౌడు | ఎ. Ec>4dsm-$^1$, Esp<15, P$^H$<8.5 |
| 2. నల్ల చౌడు | బి. Ec>4dsm-$^1$, Esp>15, P$^H$>8.5 |
| 3. తెల్ల నల్ల చౌడు | సి. Ec>4dsm-$^1$, Esp>15, P$^H$>8.5 |

ఎ) 1-ఎ, 2-సి, 3-బి బి) 1-ఎ, 2-బి, 3-సి సి) 1-బి, 2-ఎ, 3-సి డి) 1-సి, 2-బి, 3-ఎ

57. ట్రాక్టరు యొక్క ముందు చక్రముల మధ్య భాగములో గల దూరమును ఏమందురు? ( )

ఎ) వీల్ బేస్ బి) గ్రౌండ్ క్లియరెన్స్ సి) వీల్ ట్రాక్ డి) వీల్ విడ్త్

58. థిన్ లేయర్ డ్రైయింగ్‌నందు ధాన్యం ఎంత మందంలో ఉంచవలెను? ( )

ఎ) 20 సెం.మీ.కన్న తక్కువ బి) 30 సెం.మీ. సి) 40 సెం.మీ. డి) 50 సెం.మీ.

59. ఒక హెక్టారులోకి కావాల్సిన నీరు - 5 సెం.మీ., నీటి పారుదల కాలము 10 రోజులు. రోజుకు పంపు పనిచేయు కాలము - 7 గంటలు. నీటియొక్క ఘనపరిమాణమును కనుగొనుము. ( )

ఎ) 7 లీటర్లు/సెకను బి) 2 లీటర్లు/సెకను సి) 4 లీటర్లు/సె. డి) 10 లీ./సె.

60. అపరిపూర్ణ పోటీ మార్కెట్‌లో సగటు రాబడి రేఖ ( )

ఎ) x- అక్షానికి సమాంతరంగా ఉంటుంది బి) x - అక్షానికి లంబంగా ఉంటుంది

సి) ఎడమ నుండి కుడికి వాలుతుంది డి) కుడి నుండి ఎడమకు వాలుతుంది

61. రబ్బరు షెల్లరు యందు రోలర్ల మధ్య వేగం ఏ నిష్పత్తిలో ఉండును. ( )

ఎ) 1:1 బి) 1:0.8 సి) 1:1.8 డి) 1:4

62. సాధారణంగా జల మార్గం రూపకల్పనలో శాశ్వత నీటి జలమార్గము యొక్క ప్రక్కవాలు ఎంత ఉంటుంది? ( )

ఎ) 5:1 బి) 3:1 సి) 2.5:1 డి) 1.5:1

63. ఈ క్రింది శ్రవణ దృశ్య పరికరాలలో సమర్పణ విధానమునకు ఉపయోగపడునవి ఏవి? ( )

ఎ) పోస్టర్ బి) మోడల్స్ సి) రేడియో <u>డి) సమర్పణఫ్లాష్ కార్డులు</u>

64. కార్యక్రమ అభివృద్ధి విధానంలో మొదటి 4 దశలను ........ అంటారు. ( )

ఎ) సాంవత్సరిక నియోజన <u>బి) కార్యక్రమ నియోజన</u> సి) క్యాలండర్ ఆఫ్ వర్క్ డి) ప్రణాళిక

65. బ్రాంకైటీస్ అనే వ్యాధిని ............. అడవులు తగ్గిస్తాయి. ( )

<u>ఎ) కోనిఫెరస్</u> బి) టేకు సి) వెదురు డి) సుబాబుల్

66. టెక్టోనాకు అనువైన ప్లాంటింగ్ పద్ధతి. ( )

ఎ) డోనా <u>బి) స్టంప్</u> సి) పాలిథిన్ సంచులు డి) గంపలు

67. ఎలరీ లేదా ఫీమరో ఎలరీ రకం శబ్దాంగాలు కలిగిన కీటక క్రమములో ఏ ముఖ భాగాలు కలిగి ఉంటాయి? ( )

ఎ) గోకి పీల్చే రకం బి) గుచ్చి పీల్చే రకం సి) చూషక రకం <u>డి) కొరికి నమిలే రకం</u>

68. ఈ రెక్కల పురుగు ముదురు గోధుమ రంగు గల శరీరం కలిగి ముందు జత రెక్కలు మెరిసే గోధుమ రంగులో వుండి బంగారు రంగు మచ్చ కలిగి ఉండును. ( )

ఎ) స్పోడాప్టెరా లిట్యూరా బి) మారుకా విట్రేటా సి) అగ్రోరిమా మాడిసెల్లా <u>డి) ఫ్లూసియా పెపోసిస్</u>

69. అగ్రికల్చర్ మరియు అగ్రానమీ అనే పదాలు ఏ భాష నుండి గ్రహించబడినవి ( )

ఎ) లాటిన్ & ఫ్రెంచ్ బి) ఫ్రెంచ్ & లాటిన్ <u>సి) లాటిన్ & గ్రీక్</u> డి) గ్రీక్ & లాటిన్

70. వృత్తాకార బేరింగ్ (డబ్ల్యు.సి.బి.) 2000 ఉన్నచో దీనిని పాదము పద్ధతికి మార్చడానికి ఉపయోగించే ప్రమాణం ( )

ఎ) డబ్ల్యు.సి.బి. బి) 180–డబ్ల్యు.సి.బి. <u>సి) డబ్ల్యు.సి.బి.–180</u> డి) 360–డబ్ల్యు.సి.బి.

71. ఒక కాలువ యొక్క పై వెడల్పు 1.5 మీ., క్రింది వెడల్పు 0.5 మీ. మరియు కాలువ లోతు 1 మీ. అయిన దాని వైశాల్యము ఎంత? ( )

<u>ఎ) 1 మీ2</u> బి) 2 మీ2 సి) 2.5 మీ2 డి) 3 మీ2

72. థాంప్సన్ సీడ్‌లెస్ అను ద్రాక్ష రకంలో పండు పరిపక్వతను నిర్ధారించే బ్రిక్స్ రీడింగ్ ...... డిగ్రీలు ( )

ఎ) 15–16 బి) 13–14 <u>సి) 21–22</u> డి) 25–27

73. దానిమ్మలో ఈ పంటలోని కాయల్లో పగుళ్ళు ఎక్కువగా ఉంటాయి. ( )

<u>ఎ) మ్రిగ్ బహార్</u> బి) అంబే బహార్ సి) హస్త బహార్ డి) బహార్ ట్రీట్‌మెంట్

74. ఈ క్రింది వాటిలో సరియైనది కానిది ( )

ఎ) గట్టిదారు ఛేదనాలు – గులాబి

బి) కొంచెం గట్టిగ వున్న ఛేదనాలు – స్వర్ణ గన్నేరు

<u>సి) మృదు దారు ఛేదనాలు – అరటి</u>

డి) వేళ్ళ ఛేదనాలు – క్యారట్

75. కలబంద ఆకులు నాటిన తరువాత కోతకు రావటానికి ........ నెలలు అవసరం ( )

ఎ) 3 నెలలు బి) 4–5 నెలలు సి) 6–7 నెలలు <u>డి) 8–10 నెలలు</u>

76. ఈ క్రింది వాటిలో ఏక వార్షిక సుగంధ తైలం మొక్క.......... ( )

ఎ) నిమ్మగడ్డి బి) సిట్రోనిల్లా <u>సి) దవనము</u> డి) పామరోజ

77. విస్తరణ యొక్క ప్రాథమిక భావన ఏమిటి? ( )

<u>ఎ) విద్య</u> బి) శిక్షణ సి) సందర్శన డి) ఏదీ కాదు

78. ఈ క్రింది వాటిలో ఏది సరియైనది కాదు. ( )

<u>ఎ) జనాభాలో జన్యువైవిద్యం ఎక్కువగా వుంటే వరణం అంత ఫలప్రదమవుతుంది.</u>

బి) జనాభాలో జన్యువైవిద్యం ఎక్కువగా వుంటే వరణం అంత ఫలప్రదమవదు.

సి) జనాభాలో జన్యు వైవిద్యం తక్కువగా వుంటే వరణం అంత ఫలప్రదమవుతుంది

డి) జన్యువైవిద్యానికి వరణంకు సంబంధం లేదు.

79. చర అనుపాత సూత్రంలోని రెండవ దశలో ఉత్పత్తి వ్యాకోచత్వం ( )

ఎ) < 0 <u>బి) <1</u> సి) 1 డి) >1

80. ఇంటర్నేషనల్ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఏ దేశంలో ఉన్నది. ( )

ఎ) నెదర్లాండ్స్ <u>బి) శ్రీలంక</u> సి) ఇండియా డి) ఫిలిప్పీన్స్

81. 2016వ సంవత్సరం నుంచి నూతనంగా అమలు పరుస్తున్న ప్రధానమంత్రి ఫజల్ బీమా యోజన క్రింద ఖరీఫ్ పంటలకు ........... శాతం ప్రీమియం చెల్లించాలి. ( )

ఎ) 1 బి) 1.5 <u>సి) 2</u> డి) 5

82. మైమెగ్రెల్లా కొయిరిలిఫ్రాన్స్ ఏ పంటను ఆశించి నష్టపరుస్తుంది. ( )

ఎ) ఉల్లి బి) అరటి సి) జీడిమామిడి <u>డి) పైవేవీ కాదు</u>

83. ఈ క్రింద సూచించిన కీటకాలలో తల్లి పురుగుకు రంపము వంటి అండవిక్షేపము ఉంటుంది. ( )

ఎ) స్టెర్నోకీటస్ మాంజిఫెరె <u>బి) అథలియా లుజెన్స్ ప్రాగ్జిమా</u>

సి) సైలెప్టా లునాలిస్ డి) కాస్మోపాలిటస్ సార్టిడస్

84. విష తీవ్రతను మరియు డైమండ్‌లోని రంగులను బట్టి క్రింది వాటిలో ఏది సరైన జత. ( )

ఎ) నీలం – హెచ్చరిక బి) పసుపు – ప్రమాదం సి) పసుపు – హెచ్చరిక <u>డి) నీలం – ప్రమాదం</u>

85. జొన్న హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో ముందుగా పూతకు వచ్చే పేరంట్‌కు ఈ రసాయనాన్ని పిచికారీ చేసి పూతను ఆలస్యం చేయవచ్చు.

ఎ) యూరియా 8 కిలోలు ఎకరానికి <u>బి) మాలిక్ హైడ్రజైడ్ 500 పిపిఎం</u>

సి) కాల్చిసిన్ 600 పిపిఎం డి) ఈథైల్ మిథేన్ సల్ఫోనేట్ 800 పిపిఎం

86. మొక్కజొన్నకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరియైనది కానిది ఏది? ( )

ఎ) పుంభాగ ప్రథమోత్పత్తి వుంటుంది.

<u>బి) కణద్రవ్య – జన్యు మగ వ్యంధ్యత్వాన్ని హైబ్రిడ్ విత్తనోత్పత్తికోసం వాడుతారు</u>

సి) హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో స్త్రీ జనక మొక్కల మగ కంకిని తీసివేస్తారు

డి) హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో వేర్పాటు దూరం 300 మీ.

87. కేశ హైగ్రో మీటరు మరియు హైగ్రో గ్రాఫ్................ ఆర్ద్రతను నమోదు చేయుటకు వాడుతారు. ( )

ఎ) నిరాపేక్ష బి) విశిష్ట <u>సి) సాపేక్ష</u> డి) స్థిర

88. వర్షాధార నారుమళ్ళలో మెట్ట వరిలో ఏ ధాతువు లోపం ఎక్కువ కనిపిస్తుంది? ( )

ఎ) జింకు <u>బి) ఇనుము</u> సి) బోరాన్ డి) కాపర్

89. సోడియం టెట్రా బోరేట్ లేదా బోరాక్స్‌లో బోరాన్ పోషక పరిమాణం ( )

ఎ) 18% బి) 20.5% సి) 22% <u>డి) 11%</u>

90. సహకార సంఘాలు వచ్చిన లాభాల్లో ..............శాతం రిజర్వ్ ఫండ్‌గా కేటాయిస్తాయి. ( )

<u>ఎ) 25</u> బి) 50 సి) 75 డి) 100

91. నీటి కోతవల్ల జరిగే పరిణామాలు ( )

ఎ) సారవంతమైన మట్టి కొట్టుకొని పోవడము

బి) వాలుకు క్రింద భాగములో ఉన్న ప్రాంతాల్లోని సారవంతమైన నేలలమీద ఇసుక చేరిపోవడము

సి) జలాశయములు, మేట వేయడము

<u>డి) పైవన్నీ</u>

92. డ్రైడై అనే సిలికాజెల్ వాడి ఏ పురుగును అరికట్టవచ్చును? ( )

ఎ) ఎర్రగొంగళి పురుగు బి) పొగాకు లద్దెపురుగు సి) క్యాబేజిలో డిబిఎమ్ <u>డి) ధాన్యాన్ని ఆశించే పురుగు</u>

93. మామిడిచెట్టు కాండము మొదట భాగంలో భూమినుండి 50 సెం.మీ. కాండం చుట్టూ మైనపు పాలిథిన్ పేపరు చుట్టడము వలన ఏ పురుగులను నివారించవచ్చును? ( )

ఎ) కాండము తొలుచు పురుగు <u>బి) పిండినల్లి</u>

సి) తేనె మంచు పురుగు డి) టెంక పురుగు

94. ఈ క్రింది వాటిలో సరియైనది కానిది. ( )

<u>ఎ) విశాల వరణం – సజ్జ – శక్తి ICMH-1201</u> బి) శుద్ధవంశ క్రమము – వేరుశనగ – టియంవి-3

సి) క్లోనల్ వరణం బంగాళాదుంప – కుఫ్రీసఫేద్ డి) ఉత్పత్తివర్తనం – ఆముదం – అరుణ

95. వేరుకాయ వేర్లమీద చిన్న బుడిపెలు ........... నులి పురుగుల వలన ఏర్పడును. ( )

ఎ) హెటిరో డొరా ఎవినే    <u>బి) మెలాయిడోగైన్ స్పిసిస్</u>    సి) రాడో ఫాలస్ సిమిలిస్    డి) టైలెంకులస్ స్పిసిస్

96. క్రింద సూచించిన వాటిలో లెపిడోప్టెరా క్రమమునకు చెందినది. ( )

ఎ) ట్రైబోలియమ్    బి) ట్రోగోడెర్మా    సి) కాలసోబ్రూకస్    <u>డి) సైటోట్రోగా</u>

97. దానిమ్మ కాయమీద గరుకు మచ్చలు ........... పురుగు ఆశించినపుడు కలుగును. ( )

ఎ) సంచి పురుగు    బి) ఆకుతేలు    సి) నామాల పురుగు    <u>డి) తామర పురుగు</u>

98. మీసో ఆవరణను ............ అవరణము అని కూడా అంటారు. ( )

ఎ) ఓజోన్    బి) కీమో    సి) థర్మో    <u>డి) ఎ & బి</u>

99. జెల్లీ తయారీలో ఉపయోగపడు పండు ( )

ఎ) జామ    బి) బొప్పాయి    సి) వుడ్ ఆపిల్    <u>డి) పైవన్నీ</u>

100. 'గ్రాండ్ గాలా' అను రకం ఈ క్రింది పూలకు చెందినది. ( )

ఎ) జెర్బెరా    బి) చామంతి    సి) మల్లె    <u>డి) గులాబి</u>